94

Reg. No. 757

అభినవసరస్వతి

[మాసపత్రిక]

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 32	1941 సం॥ మార్చి నెల 15 వ తేది	సంచిక 12

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	చందాదారులకు	రు 8 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

రాజపోషకులు.

శ్రీమంతు, రాణీ ఆదిలక్ష్మీదేవమ్మ బహదరుగారు,
గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీశ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకరభారతీస్వాములవారు,
హంపి.

౨ శ్రీశ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యాశంకరభారతీ
స్వాములవారు, పుష్పగిరి

3 తంగెడ నరసింహారావుగారు, కరణము, మిర్యాలపాడు.

౪ ఆర్. రామారెడ్డిగారు, దైవముదిన్నె.

౫ రాజా సురభి వెంకటరత్నాంబ బహదరుగారు,
రాణీ, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము

౬ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౭ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౮ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

పోషకులు

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు
జమీందారుగారు - దేవిడి

3 కాండ్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బసవాపురము.

౪ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇనుమూరు.

చందాదారులు

1. వైద్య రామశర్మ గారు, మల్లేపల్లి
2. అబ్బరాజు లక్ష్మీనారాయణరావుగారు, కొనికి
3. మక్కపాటి సత్యనారాయణగారు, అనమనమూరు
4. పిశుపాటి సీతారామయ్యగారు, ఇంకొల్లు
5. భాగవతుల వెంకటరామశర్మ గారు, కొల్లూరు
6. భువనగిరి కోదండపాణిగారు, రిటైర్డుసబురిజిస్ట్రారు, గుంటూరు
7. తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రిగారు, చందోలు
8. లంకా అంబయ్యశాస్త్రిగారు, అంబాపురము
9. ముదిగొండ వెంకటరామశాస్త్రిగారు, చౌటపాపయపాలెము
10. పెద్దిభట్ల వీరయ్య, బి. యే, బి. యల్. గారు, బెజవాడ
11. జమలాపురము వెంకటేశ్వరరావుగారు, వకీలు, కంభముమెట్టు
12. ఇటికాల రాజేశ్వరరావుగారు, వకీలు, కంభముమెట్టు
13. గొబ్బూరు గోపాలకృష్ణయ్యగారు, ఎఱ్ఱుపాడు
14. బోయనపల్లి నరసింగరావుగారు, చిత్తలూరు
15. సరిపల్లె విశ్వనాథశాస్త్రి, యమ్. ఏ. గారు, ప్రొఫెసరు,
నిజామ్‌కాలేజి, హైదరాబాదు
16. సోమరాజు పరాంకుశరావు దేశపాండ్యాగారు, మేడిపల్లె
17. గొట్టిపాటి చెలమయ్యగారు, జాగర్లమూడి
18. రాయప్రోలు వెంకటరామసోమయాజులుగారు, గుంటూరు
19. మల్లాది సోమసుందరముగారు, తహశ్శీలుదారు, గుంటూరు
20. పెద్దిభట్ల కృష్ణమూర్తిగారు, గుంటూరు
21. లంకా వెంకటనారాయణగారు, పందిరిపాలెము
22. దొరయ్యగారు, దివాన్ జటప్రోలుసంస్థానము
23. జానపాటి రత్నయ్యగారు, గట్టితుమ్మెన
24. వసుకుల హనుమంతరావుగారు, వల్లభరాయనిపల్లె
25. ఓరుగంటి శివరామశాస్త్రిగారు, ఆలూరు
26. కురుగంటి సీతారామయ్య, యమ్. యే. గారు, ప్రొఫెసరు
నిజామ్‌కాలేజి, హైదరాబాదు
27. పల్లెల్ల రాఘవులుగారు, హైదరాబాదు
28. నీలా నరసయ్యగారు, మర్చెంటు, సికిందాబాదు
29. తడిసిన గోపాలరెడ్డి దేశాయిగారు, దొంతి [సికిందాబాదు
30. తనికెళ్ళ వీరభద్రయ్యగారు, ప్రొఫెసరు, యూనివర్సిటీకాలేజి,

31. చీకోటి రాజమల్లయ్యగారు, మర్చెంటు, రామారెడ్డిపేట
32. పట్వారీ తిరుమలరావుగారు, దేమె
33. నరసింగరావు దేశాయిగారు, లింగన్నపేట
34. రాజా భగవాన్దాసు సంస్కృతపాఠశాల, ఎల్లారెడ్డిపేట
35. ఉప్పల రంగారావు దేశపాండ్యాగారు, తాడూరు
36. సిద్ధరామేశ్వరగ్రంథాలయము, బిక్కనూరు
37. సీతారామారావు దేశముఖుగారు, జాలిగామ [హైదరాబాదు
38. పెనుమర్తి సూర్యనారాయణగారు, రైల్వేపార్సిలుక్లర్కు,
39. పెనుమర్తి యజ్ఞనారాయణరావుగారు, కాలేజిటీచరు,
40. మొలుగు కృష్ణయ్యగారు, మర్చెంటు, సిద్దిపేట [హైదరాబాదు
41. మల్లోవఝ్ఝల శేషయ్యగారు, నరసాయపల్లె
42. తాండ్ర రాజారెడ్డి దేశముఖుగారు, అంకిరెడ్డిపల్లె
43. నరసారెడ్డి మొకద్దంగారు, నాచారము
44. సుద్దాల లక్ష్మారావుగారు, పట్వారి, బొందుగుల
45. బుద్వేలు వెంకటరావుగారు, జిల్లాపేష్కారు, నల్లగొండ
46. పాపిరెడ్డి మొకద్దముగారు, కొమ్మెపల్లి
47. లింగాల బండారెడ్డి దేశముఖుగారు, నారాయణపురము
48. రంగరాజు రంగారావుగారు, పట్వారి, కోడూరు
49. నారాయణరెడ్డి దేశముఖుగారు, చినమదూరు
50. నెల్లుట్ల పాపయ్య దేశముఖుగారు, బొమ్మెర
51. నెల్లుట్ల నరసింహారావు దేశముఖుగారు, జనగామ్
52. రాజరాజాంధ్రభాషానిలయము, హనుమకొండ
53. తూము రంగయ్యగారు, వకీలు, వరంగలు
54. గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసు సర్కిలిన్స్పెక్టరు, కాకినాడ
55. దేవలపల్లి రామకిషన్రావుగారు, పట్వారి, వంగపాడు
56. ముడిపట్ల పట్టాభిరామరావు దేశముఖుగారు, తిరుమలగిరి
57. పొట్లపల్లి సత్యనారాయణరావుగారు, పట్వారి, పాకాల
58. శబ్దానుశాసనాంధ్రభాషానిలయము, వరంగలు
59. పాలపర్తి రామబ్రహ్మముగారు, ఆయల్ కంపెని, బెజవాడ
60. గరికెపాటి లక్ష్మీకాంతశాస్త్రిగారు, ప్రొఫెసరు,
జాగీరుదారుల కాలేజి, హైదరాబాదు
61. మల్లాది సత్యనారాయణగారు, డి. పీ. డబ్ల్యు ఓవరుసీరు, ,,

అభినవసరస్వతి

సంపుటము 3-౨	విక్రమనామసంవత్సరము ఫాల్గునమాసము	సంచిక ౧-౨

—♦ ఉపనయనము ♦—

ఈ విక్రమ సం॥ మాఘ శుక్లైకాదశీ (7-2-41) భృగువాసరమున మత్కుమారున కుపనయనము జరిగియుండెను. తత్కార్యమున బంధుమిత్రులఁ బలువుర నాహ్వానించితిని. అల్పసంఖ్యాకు లేకొందఱో యరుదెంచిరి. అభినవవటువున కాశీర్భిక్ష లను గ్రహించిరి. అస్మత్కృతాల్పిష్టోపచారము లందుకొని యానందించిరి. అట్టివారల కందఱికిని కృతజ్ఞుఁడను. పత్రికలోఁ బ్రచురించుటకుఁ బనికివచ్చిన ట్లక్షరవిన్యాసముతో పంపిన యార్యుల యాశీస్సు లధఃప్రదర్శ్యమానములు.

చిరంజీవి మీ కుమారుఁడు రాధాకృష్ణమూర్తి యుపనయనకాలమందు నేను భిక్షకొఱకై (2-0-0) ద్రవ్యమును బంపుచున్నాను. వటువు దీర్ఘాయువై విద్యాధికుఁ డగుఁగాక.

(పండితప్రవర) మల్లాది రామకృష్ణచయనులు.

బ్రహ్మశ్రీ బాబుగారికి నమస్కారములు...మీ శుభలేఖలు చేరినవి...వటువునకు భిక్షార్థమై 1-0-0 పంపుచున్నాను. అందుకొనఁ బ్రార్థితులరు.

మల్లాది సత్యనారాయణ, (డి. పి. డబ్లీ. ఓవరుసీర్. హైదరాబాదు)
ముంగొండ అగ్రహారము...తూ. గో. జి..

...తమకు శ్రీ కామకోటిపీఠాధిపతుల ప్రసాదము వచ్చియుండుననుకొనెదను. నేను దమ యాహ్వానప్రాముఖ్యము ననుసరించి చాల రా నుత్సాహముం జెందితిని. కాని కార్యాంతరప్రతిబంధమున రా వీలుకలుగలేదు. చి॥ తమ పుత్రరత్నవటువునకు బ్రహ్మోపదేశప్రాశస్త్యానంతరమున నా యీ యాశీస్సును జెప్పి మేధాస్థానమున పత్రి తల నుంచఁగోరెదను.

శ్లో. గాయత్రీ నిజమంత్రగాత్రనిఖిలాభీష్టార్థసంసాధనాత్
సావిత్రీ సకలార్హకర్మసమధీకారిద్విజత్వార్జనాత్
సర్వాజ్ఞానహాసంవిదా మిహ సరస్వత్యార్జనా ద్యా పరా
సా చిచ్ఛక్తి రిమం వటుం సమవతా త్స్వద్బ్రహ్మతేజఃప్రదా.
విద్యావాచస్పతి ర్విద్వత్కవిరత్నం శుభాశిషం
ఉమామహేశ్వరసుధీ రాశాస్తే వటవే ముదా...

అ ద శా ని,

...బ్ర॥శ్రీ॥...శాస్త్రులు గారికి నమస్కారములు. తాము పంపిన ...శుభలేఖ చేరినది. ఈ క్రింది నా యాశీర్వాదమును వటువున కర్పించుచున్నది.

శ్లో. శ్రీజానపాటివంశాంభోనిధిరాకాసుధాంశవే వటవే
రాధాకృష్ణాయాస్మై మేధాశక్తిం సరస్వతీ దేయాత్
ప్రణవశ్రద్ధా మేధా ప్రజ్ఞా సంధారణైకచాతుర్యం
రాధాకృష్ణస్య వటోర్దత్త్వాసౌ హవ్యవాహనః పాయాత్
ఇత్థం రచయ త్యాశీఃపరంపరా మాప్తనిర్భరానందః
శ్రీతోగరచేటివంశ్యో భాస్కరశాస్త్రీ హ్యదోనిపురవాసీ.

తే. గీ. తారకాక్షరసుమరాజితమ్ము సేస
వ్రాలు భావాంబరోద్యానవాటిలతలు
ననిచిన నలంది పూచిన నవసరమ్ము
లంపనున్నాఁడ ప్రతిజాబు నంపుఁడయ్య. (రు. 2)

పరిపల్లె విశ్వనాథశాస్త్రి (యమ్మే. నిజామ్ కాలేజి ప్రొఫెసరు, హైద్రాబాదు.)

... బ్ర.శ్రీ. ... శాస్త్రులుగారికి నమస్కారములు. తమరు పంపిన యుపనయన ... పత్రిక చేరినది. చాల సంతోషించినాను. వటువు సదాచారము గలిగి వేదశాస్త్రసంపన్నుఁడై యాయురారోగ్యైశ్వర్యములతో వర్ధిల్లుఁగాక...

మిత్రుఁడు నోరి రామశాస్త్రి, బెజవాడ.

ఆర్యా నమస్కారములు.

మీ రెండవకుమారుని యుపనయన...శుభలేఖ చూచి సంతసించితి...రాలేకున్నాను. క్షమించెదరుగాక. చి॥ వటువున కీ (5-0-0) భిక్ష నాకు మాఱుగా మీరొసంగఁ బ్రార్థించెదను. రాముడుగు కోటయ్య (రిటైర్డు తహశ్శీలుదారు)

రు 50 లు...శ్రీ (వావిళ్ళ వెంకటేశ్వర) శాస్త్రులుగారికిఁ గొంచెము సుస్తిగా నున్నందున రాలేదు ,..అన్యథా భావింపవలదు. కా. చంద్రమౌళి. గుమాస్తా.

... వచ్చుటకు వీలులేక రు. 1-0-0 మనియార్డరు ద్వారమున నంపుకొన్నాను. క్షమించవలెను. పిశపాటి సీతారామయ్య, ఇంకొల్లు.

—♦ వివాహము ♦—

నిజాము రాష్ట్రమునకుఁ జేరిన నల్లగొండజిల్లా జనగామతాలూకా గణపురములో నీ మాఘ ౻ ౩ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు కౌమార్తవివాహమును జేసియున్నవారు. ఈయన యీఁడున 35 యేండ్ల షుమారువాఁడే కాని బుద్ధిని జాలఁ బెద్ద. మహాశాంతుఁడు. అర్థమాత్రాధ్యస్తాంధ్రయావనాంగ్లేయభాషుఁడు. జ్యౌతిషాది సద్విద్యావిదుఁడు. న్యాయ్యమార్గగామి. దేవబ్రాహ్మణులయందుఁ దీఱని భక్తివిశ్వాసములుగల

వాఁడు. విద్వత్ప్రియుఁడు. వదాన్యుఁడు. మైనరువెళ్ళువఱకు నెల్లుట్ల రామసింగుగారీయన నిఖిలవ్యవహారములను నిర్వహించియుండెను. తఱచుగాఁ బెరుఁగుటయును నాయనయొద్దనే యైయున్నది. రామసింగుగారు వ్యవహారదక్షులే కాక దాతృత్వ ప్రియవక్తృత్వ ధీరత్వౌచితజ్ఞతలు దండిగాఁ గలిగియుండి పండితుల ప్రస్తుతికిఁ బాత్రుఁడై మిగులఁ దేజరిల్లిన పుణ్యజీవుఁడు. జమీందారు గాకయు జమీందారుల వ్యవహారములే సవరించుచు నైశ్వర్యమున నవ్వారి ననుకరించి దాతృత్వాదులలోఁ దదధికుఁడని యనిపించుకొన్నవాఁడు. ఆయన మేనేజిమెంటులో నభివృద్ధికివచ్చిన యీ రంగారెడ్డిగారును దాతృత్వ ప్రియవక్తృత్వ ధీరత్వౌచితజ్ఞతల నాలిగింటను నాయన పోయిన కొదవ యాప్రాంతములఁ గలుగనీయక యశమార్జించుచుండిరి. సుమారు 20 వేల రూపాయల వ్యయ మివ్వివాహమున కెస్టిమేషను వేసికొనిరి. అందల్లునకు వ్యయపెట్టిన 10 వేల సుమారు గాక పైవానిని బంధుబ్రాహ్మణప్రముఖ బహూకారాదికమునకును నాచండాలాద్యన్నదానాదికమునకునే వినియోగించిరి. కాని భోగముమేళము మున్నగు బూటకములకుఁ జోటీయరు. గణికలవలనఁ గాదగు కడమవిషయముల కేమికాని గానరసము మాత్ర మెల్లపుడును బరిణయాగత ప్రజాసామాన్యశ్రవణపుటములఁ బ్రవహించుచు వచ్చినది. ఆకార్యమున కాధారభూతులు రాపాక రామచంద్రారెడ్డిదేశముఖుగారు. వారి రేడియోయంత్రమే యీరీతి ఘటిల్లఁజేసినది. బంధువులకే కాక బ్రాహ్మణులకును వలయు పక్వాన్నములతో వంటలు చేయించి రంగారెడ్డిగారు 5 దినములు సర్వకాలమున సభ్యవహారాదికము నడిపించిరి. విచ్చేసిన విద్వద్బ్రాహ్మణాదులఁ దత్తదధికారానుగుణబహూకరణములతోఁ దనిపి యనిపిరి.

వరునిది సూర్యాపేటతాలూకాలోని చెఱుకుపల్లి. గడ్డము వెంకటనరసింహారెడ్డి దేశముఖుగారి కుమారుఁడు. ఇంద్రసేనాహ్వయుఁడు. రంగారెడ్డిగారి ప్రథమభార్య యీయన తోఁబుట్టువే. తల్లి తన శైశవముననే తనువు విడుచుటయు మాతామహు మందిరముననే రంగారెడ్డిగారి నందన సునందాభిధాన పెరిఁగినది.

శ్లో. శ్రీసునందేంద్రసేనాఖ్యౌ శ్రితరక్షాకరః ప్రభుః
వాసుదేవోఽవతు ప్రేమ్ణా వరా వేతద్వధూవరౌ.

శా. రంగారెడ్డి మహీపురందరుఁడు శాస్త్రప్రోక్తమార్గంబునన్
శృంగారించి నిజాగ్రనందనను సచ్ఛీలన్ సునందం గులీ
నుంగాఁ గన్గొని యింద్రసేనున కిడెన్ లోకంబు తా మెచ్చ నీ
లింగాలాన్వయ మెల్లనుం గడుఁ దరించెంబో యిదంసత్కృతిన్.

సీ. కులవృద్ధువని మున్నె పిలిచి సోమారెడ్డి
వరనిశ్చయాదులు జరిపినాఁడు.

రామచంద్రావనీరమణాది బంధుల
లలి నైదుదినములు నిలిపినాఁడు.
బ్రాహ్మణప్రభువులై పరఁగు కేశవరాయ
ముఖుల కగ్రస్థాన మొసఁగినాఁడు.
గోపాలరెడ్డ్యాదికుల న్యాయవాదుల
ప్రీతిపూర్వముగ రప్పించినాఁడు.
అవనిసుర లొసంగు నాశీస్సులం బెక్కు
లెనసినాఁడు. తనిపి తనిసినాఁడు
బిడ్డపెండ్లిలోనఁ బేర్మి రంగారెడ్డి
పుడమిఱేఁడు. పొగడఁబడినవాఁడు.

ఉ. అమ్మ సునంద! నీజనకుఁ డార్యసమర్చనముఖ్య సంస్తవా
ర్హమ్ముగ సత్కృతిన్ నడచునట్టిఁడు. నీకిఁకఁ జెప్పఁదగ్గవా
క్యమ్మది గానఁగాఁబడదు. కావునఁ బుట్టినయిల్లె కాక శీ
ఘ్రమ్ముగ మెట్టినట్టియిలు రాణిలఁజేసెదవంచు నమ్మెదన్.

ఉ. ఇట్టిది మా సునందయని యే నుడువం బనిలేదు వేఱుగన్.
పుట్టుటయుం బెరుంగుటయుఁ బూర్తిగ మీగృహరాజమందు. కాఁ
బట్టియె యామె రైయినయది పాణిగృహీతిగ నీకు. ఉన్న దు
న్నట్టులఁ జెప్పినాఁడ. భరమంతయు నీయదె యింద్రసేనప్రభూ!

క. ఇందిర నుపేంద్రుఁడటుల సు
నందను జూచుకొనవలయు. నా యుపదేశం
బందలి రహస్య మంతయు
ఇందే కల దింద్రసేన! హితస్పృతియానా!

క. గడ్డము నృసింహభూపతి
బిడ్డఁడవగుటం దదీయ పృథులగుణము లే
ర్పడ్డ. విఁక నింద్రసేనా
రెడ్డీ! నీ కేల పెక్కు ప్రేరేపణముల్?

—♦ కవితల్లజుల నిరంకుశత్వము ♦—

[శతావధాని శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు]

పోతరాజుగారు పుత్రుపరముగా వాడిన కుమారశబ్దపరంపర నెవ్వరుగాని యాక్షేపించుటకవకాశము లేదని నాకుఁ దేలినది. ఎవరైనను దీనిని గాదనిన నపుడు చూచుకొందము. మఱియు నాయన యంత్యనియమములో నుండెడి తత్సమసమాసాలలో సంస్కృతవ్యాకరణరీతి నెంతవిచారించినను సమర్థించుటకు వీలుగాని ప్రయోగాలు కనఁబడవనియుఁ దేలినట్లయినది. అయితే దశమములోనే నీవాఁడై తనువాఙ్మనోగతుల నిక్క సేవించు విన్నాణి యన్నచోట స్థూలదృష్టిని వాఙ్మనసగతులక్క, అని యుండవలసివచ్చెడినని యొక శంక తోఁచుచున్నది. పోతరాజుగారి కచతుర విచతుర వాఙ్మనసాక్షిభ్రువ యనెడి పెద్ద సూత్రము ద్వారమున వచ్చెడినిపాతవిషయము తెలియదనుకొనియెదమా? సహజపాండిత్యుఁ డాయన. సరే. అష్టమములో నిర్మలమై వాఙ్మనసామితంబగు పరబ్రహ్మంబు నేఁ జెందెదక్క, అన్నప్రయోగము నేవిధిఁ జేయఁగలిగెడిని? కనుక నాయన పాండిత్యము లాకలూకాయపాండిత్యము కాదనియుఁ బాణినీయము కూడ దానిలోఁ జేరిపోయినదనియు ననుకోక తప్పదు. తనువాఙ్మనోగతులన్న ప్రయోగానకు సమర్థన మేలా గనియెదరా? వినుఁడు. అసలములో నచశంకా, నచోత్తరం. ఎందుచేతననిన? అనిపాతన వాక్చ మనశ్చ యని యీరెండుశబ్దములకుమాత్రమే సమాసము చేసినపుడు ప్రసక్తమయ్యెడిని గాని యంతకన్నను నధికముగాఁ బదముగాని పదములుగాని చేరినపుడు ప్రసక్తము గాదని భారతప్రయోగాలవల్లనే కాక శాస్త్రమర్యాదవల్లఁగూడ నవగతమయ్యెడిని. ప్రస్తుతము తనుశ్చ వాక్చ మనశ్చ యని విగ్రహము కనుకఁ దనుపద మధికముగా నున్నదని విశేషజ్ఞులు తెలిసికొనియెదరు. ఈ విశేషము తెలిసియుండుటచేతనే వాఙ్మనఃకాయప్రవర్తితానేక యని తిక్కన్నగారు వాడియున్నారు. ఇక్కడ విగ్రహము వాక్చ మనశ్చ కాయశ్చ యని చేసికోవలె. ఇందాఁకను వెనుకఁ దనుశబ్దము చేరి సమాసాంతమును రాకుండఁ జేసినది. ఇపుడు చిట్టచివరఁ జేరి కాయశబ్దము దాని రాకుండఁజేసినది. వ్యాకరణము చదువఁగలమే యనుండు. చదువుచోమాత్ర మీయుపాయము లన్నియు గురుముఖమునఁ దెలిసికోఁబడఁగలవా? ఒకపుడు చదివినవాండ్రును జదువనివాండ్రును నవ్వారి గుత్తము నొకటే యయినట్లు కావలసివచ్చెడిని. శ్రీచర్ల బ్రహ్మయ్యశాస్త్రులవారిని శుశ్రూషించి, అఇఉణ్ మొదలుగాఁగ నాభాష్యపర్యంతము నధ్యయనముచేసి 'బ్రహ్మసద్గురువరు పాదసేవన మకుంఠిత సత్కృప మాకు నిచ్చె వ్యాకరణము' ననుచుఁ జాటించుకొనుచు సభలలో డీడిక్కులు కొట్టుకొనుచుఁ గాలక్షేపముచేసిన మేము సుమారు 35 సంవత్సరముల ప్రాయములో స్వయముగాఁ బ్రూపుదిద్దుకొని యచ్చువేసిన దేవీభాగవతము చతుర్థస్కంధములో నేలాగు పొరఁబడితిమో చూడుఁడు. క. ప్రతిపదమునఁ దీర్థము విశ్రుతమగు వాఙ్మనసకాయశుద్ధులకు, ఇక్కడఁ గాయశబ్ద మధికముగా నుండుటచేత వాఙ్మనసయని కాఁగూడదు. ఎవరైనను నీలాటి స్థలము చూపి యడుగుచో నయ్యా! ప్రమాదముగాఁ బ్రయోగించినామని నిజము నొప్పుకొనుచుఁగూడ స్థితస్య గతి శ్చింతనీయా యన్న యభియుక్తోక్తిప్రకారము వాక్చ మనశ్చ యని ముందు రెంటికిని సమాసము చేసికొని వాఙ్మనస

యయినపిమ్మటఁ గాయశబ్దముతోఁ గలిపి యథాకథంచిత్తుగా సమాధానము చెప్పుకొనఁ గలమనియే చెప్పెదను గాని పిడివాదము చేసెడిది లేదు. ఎవరుప్రశ్నించినను నీలాటిది యొకరును ప్రశ్నించరు. నిర్దుష్టమైన స్థలములే ప్రశ్నించెదరు. చూడుఁడు. కొండొక మందలించి యన్నచోట నడిగెదరు. ఇక్కడ నెందుకుఁ జెప్పఁడు, అడుగుట? కొండొక యనెడిదాని కిక్కడ నర్థము లేదఁట. ఎందుచేత లేదో? పరిశీలించెదమా? కొండొక, కొంచెము, మందలించి యని యర్థము చెప్పుకోఁగూడదా? మఱియొకయర్థము కొండొక యన్నదాని కుండిన నుండనిండు. అది మనల నేమి బాధించెడిని? కొంచెమనెడి యర్థము కొండొకయనెడిదాని కున్నదాయని ప్రశ్నించెదరా? నిఘంటువులో నుండియే యుండెడిని. యద్వా నిఘంటులో లేదే యనుకొందము. కం. ద్యూతక్రీడకుఁ గొండొకనేతుఁ, అన్న విరాటపర్వప్రయోగానకుఁ గొంచెమనెడి యర్థమేనా? ఇంకొక యర్థ మేదైనను నున్నదా? ఆపద్యములో నున్న కొండొక వ్యస్తమా? సమస్తమా? ఈప్రయోగాలు భారతమునిండను నున్నవి. ఏదో యదృష్టము బాగుండి ప్రయోగము సరిగా నున్నది దొరకినది కనుక సరిపోయినది. అన్నిటికిని ప్రయోగాలు దొరకుచునే యుండెడినా? పోతరాజుగారు మానసించుప్రయోగము నసకృదావృత్తిగా వాడి యున్నారు. ఆయనకు మార్గదర్శకుఁడు తిక్కన్నగారు. ఆయన యుత్తరరామాయణములో వాడియున్నారు. ఆయన కెవరు మార్గదర్శకు లనుచో జవాబు సున్న. శ్రీనాథుఁడు జిసిధాత్వర్థ మనుగ్రహించఁగదవే యనుచుఁ బ్రయోగించినాఁడు. ఇంకొక ప్రయోగము నీవిధముగాఁ దెలుఁగుకవిత్వములోఁ జేసినవానిని జూపవలసినదనుచోనో సమాధానము రాఁగలదా? నే నీయనను బట్టియే జయంతిలో నరణ్యానీరుదిర్ తుల్యమై యని మఱికొంతసాహసము చూపుచుఁ బ్రయోగించినాను. అన్నిటికిని ప్రయోగాలు దొరకవు. అన్నిటికిని లేకను బోవు. అల్లమురాజు సుబ్రహ్మణ్యకవిగా రేదో యపురూపమైన యోషధిలాగ యాముక్తమాల్యదలో నున్న వేరువెల్లఁకి యనెడి పదమును జాగ్రత్తచేసి యుంచుకొని మాడభూషివారి నిఁక ననెడి పదము ప్రాసలోఁ బెట్టి కందము చెప్పవలసినదని యవధానములోఁ బ్రశ్నించినారు. ఆయన తిక్కనపదములు నిరర్థబిందుకములే పెట్టి పద్యమును బూరించినారు. సార్థబిందుకములుగానే చెప్పవలసినదని నేను గోరుచున్నా నన్నా రల్లమురాజువారు. దీనిని గుఱించి ప్రవాద మేలాగున్నదనుచో నిఁకఁ బదినూర్లొసంగెదను నిందుకుఁ బద్యము చెప్పు సత్కవీ! యని యెవరో పండితుఁడైన రాజుగారు ప్రశ్నించినట్లును దక్కిన పదములు మూఁడును ప్రాస్యమీఁదనున్నవి సంపాదించుట దుర్ఘటమనెడి హేతువుచేత నిఁకఁ బదివేలొసంగినను నిందుకుఁ బద్యము లేదు భూవరా! అని సమాధానము చెప్పినట్లును వినికి. దీనినిబట్టి యాచార్యులవారు నిరర్థబిందుకములతోడనే పద్యము చెప్పియున్నారు. వారికిఁ దిక్కన్నగారి యొసఁగుపదఘటిత పద్య మాధారముగా నున్నది. సుబ్రహ్మణ్యకవిగారివద్ద నారోషధి వేరువెల్లఁకి యున్నదికనుక, కం॥ ఇఁకవిను నీయశమునకుఁ దలఁకి యని ప్రారంభించి ద్వితీయచరణాంతమందు దాఁచియుంచిన వేరువెల్లఁకిగొని యనెడి రోషధి నతికి పద్యము పూర్తిచేసినారు. దీనివల్ల నాచార్యులవారి పాండిత్యముకంటె సుబ్రహ్మణ్యకవిగారి పాండిత్య మెక్కువదని యెవరైనను ననుకొనియెదరా?

ఆచార్యులుగారు చతుస్తంత్రనిష్ణాతులు. నిరంకుశచర్యులు. అపరపండితరాయలును. చెప్పవచ్చెడి దేమి యనుచో నన్నింటికిని బ్రయోగాలు దొరకను దొరకవనియే. ప్రస్తుతము దొరకినది. సరే. కృతార్థోహం. తిక్కన్నగారి పద్యములో నేర్చుధాతువున కుత్తమపురుషప్రయోగము నేతుఁగ, అన్నది దొరకినది. అస్మదాదులకు దానిని మట్టుకు మాత్రమైనను బ్రయోగించుకొనుటకు నింకను నధికమునకు నధికార మున్నదాయని యొకశంక. అది యేకవచనములో నున్నది. బహువచనములో నేతుమని కావలె. అది కూడ నాయన యొక్కడైనను వాడుచో సంతోషమే. వాడకపోయిన గతి యేమి ? ఇది యీలా గుంచుఁడు. ఇంకొకశంక. నేర్చుధాతువు కుత్తమపురుషలోఁ దర్థకైక వచనము నేర్తుఁగ నేతుఁగ, అని రెండురూపాలు నిష్పన్నమయినవి. అలాటిదే కూర్చుధాతువును. పేర్చు వార్చు మార్చు తార్చు నీలాటి సజాతీయాలు చాల నున్నవి. వీని కన్నిటికిని క్రమముగా, కూతుఁగ, పేతుఁగ, వాతుఁగ, మాతుఁగ, తాతుఁగ అనెడిరూపాలు నేను జెప్పెద నొప్పుకోఁగలవాయనుచుఁ జేసెడి వాదము నేమనవలసియుండెడిని ? ఇదే పిడివాదము. నిన్నమొన్ననే శ్రీ కాశీకృష్ణాచార్యులవారు మాతృభాషయనెడి పేరుతో నొక పత్రికను బ్రారంభించినారు. దానిలో గురుశిష్య సంవాదమనుచు మతవిషయకమైన సందర్భమును గూర్చి కొన్ని పుటలు ప్రచురించినారు. సారాంశ మేమితేల్చినారనుచో నేవిషయముగాని యకటావికటముగాఁ బ్రసంగించెడివారితోఁ బ్రసంగించుటకంటె పరం మౌనవ్రతావలంబిన యని యూరకుండుటయే సుఖము. కొందఱికి సత్యాసత్యాలతో బొత్తిగా నగత్య ముండదు. ఏలాగో తమరన్నమాట నిలుపుకొనుటయే వారికిఁ గావలసినది. మెట్టమొదలఁ దొందరపడి యనాలోచితముగా నాక్షేపణను జేయకుండ జాగ్రత్తపడుచోఁ దప్పు నాకొరిక నెంచవేయుట దుర్ఘటము. అది యట్లుండనిత్తము.

పోతరాజుగారి మానసించు ప్రయోగము ననుసరించి మహానసశబ్దముమీఁద మహానసించుఁ జేసెదమనుచోఁ జేయుఁడు. ఎవరువద్దనఁగలరనెడిదే జవాబు. ఇఁకనొక దానినిగూర్చి మాటలాడుకొందము. సంజ్ఞావాచకాలే భాషలోనైనను సరే ! సంస్కృత భాషలో సమసించెడిని.

(1) తిరుమలేంద్ర శ్రీమహారాజునిఁగ
(2) నాయఁడమాహ్వయు
(3) మందపాట్యన్వయు
(4) కవిగండరగండఁడు

ప్రాచీనులవియు నవీనులవియు నీలాటి ప్రయోగాలు కుప్పతెప్పలు. బొబ్బిలి యనెడిది యొక గ్రామానకు సంజ్ఞ. అట్టిబొబ్బిలి యేతత్పదముతో సమాసమును బొందదనెడివా రుండెదరని నే ననుకోను. దానినిబట్టి యేతస్నేయి ; యేతన్మ్నానె యేతచ్చెంబు నేతచ్చేఁదుడుత్రాడు ననవచ్చునా యని ప్రశ్నించుటనుగూర్చి యేమివ్రాయవలెనో ప్రశ్నింపఁబడ్డవారికే కాని నాకధికారము లేదు. వారు నాకన్న వయస్సుచేతనే కాదు, విద్యాములచేతఁగూడఁ జాలఁ బెద్దలు. నిమ్మకు నీరెత్తినట్లుగాఁ దూష్ణీంభావమును వహించినారు. వారికిఁ బదివేల నమస్కారాలు. నాకుఁగూడ నట్టి తూష్ణీం

భావము ననుగ్రహించవలసినదని భగవంతుని బ్రార్థించుచు మొట్టమొదట నడచుచున్న వాఙ్మనస్ప్రయోగముదగ్గఱకు మరల సింహావలోకనము చేసి వ్రాయవలసిన విషయము కొంత వ్రాసెదను. గతములోఁ జూపిన ప్రయోగద్వయమునుబట్టి చూచినఁ బోతరాజు గారి కాప్రయోగమునుగూర్చి బాగుగాఁ దెలియునని యందఱు నొప్పుకోక తప్పదు. ఇంకొకచోటఁ దనువాఙ్మనముల్, అనియున్న ప్రయోగముకూడ సమాహితమే. లోఁగడఁజూపిన చర్చచేత వీలైనంతలోఁ గవి శ్రవణసుఖమును జూచుకొని ప్రయోగము చేయుట యావశ్యకము. అలాగు చెప్పినకవిత్వమే లోకానకుఁ బండితపామర సాధారణ్యముగా రుచించెడి ననెడిమాటను గాదనెడివా రుండరు. కాని యీ నియమము వచనకవిత్వము చెప్పెడివారికి సంపూర్ణముగా నెఱవేఱఁగలదేమో కాని గణబద్ధమైన కవిత్వము చెప్పెడివారి కక్కడక్కడఁ గొంచెము కష్టతరపడవలసివచ్చుచుండెడిని.

ఖలుఁడు కంసుఁడు పెద్దకాలము కారయింట నడంచె. కారాగృహమన్నంత శ్రవణసుఖము కారయిల్లనుచో నుండెడినా? ఈమాట కారాకిల్లీలాగు కారముగానే యుండెడిని చెవికి. కారశబ్దము నానార్థకము. సంస్కృతము. సమాస మింటిపదముతోఁ గలిసి వచ్చుటకు వ్యాకర్తల సమ్మతియున్నది. వచ్చెడిని. వచ్చినమాత్రము రుచిగానుండ వద్దా? ఉన్నదా? లేదు. పోతన్నగారికంటె రుచి మనకుఁ దెలియునా? తెలియక పోవచ్చును గాని యాక్షేపించుట కభ్యంతర మేముండెడిని? పోతన్నగారు ప్రస్తుతము పాచకస్థానాపన్నులు. మనము భోక్తలము. ఉప్పో కారమో హెచ్చో తగ్గో పడ్డ దనుచు ననుటకు మనకుఁ బూర్తిగా నధికార మున్నది. ఆయనకో? మనసుమాత్రము నీవింతకన్న బాగుగాఁ జెప్పఁగలవా యనెడి యధికారము లేదు. అందుకే యొక కవి ప్రబంధమునా జలరాశి యన్నాఁడు. ఈలాటి నీహారశీకాలు కాళిదాసాదులలో నొకటియు రెండును గాదు_ చాలఁ జూపవచ్చును. పోతన్నగా రేలాటి రసవత్కవియో తిక్కన్నగారును నించుమించు చాలాటి రసవత్కవియే. వినుము నరేంద్ర! విప్రుఁడలిపెక్, అని ప్రయోగించినారు. ఇది క్వచిద్గకారోవా యనెడి శాస్త్రమును బట్టి యెంత సాధువని సరిపెట్టుకొన్నప్పటికి నాసూత్రమువల్ల నిష్పన్నములగునటువంటి మడుగు మడువు పండుగుపండువు నన్న ప్రయోగాలవలె శ్రవణసుఖముగా, అలిగెక్, అలిపెక్ అన్నది కనఁబడుచున్నదా? అంతదాఁక నెందుకు? ఈ భూతార్థక ప్రథమపురుష యాయన ప్రయోగించినారా? తక్కిన పురుషలలో మనము ప్రయోగించుకొందమనిన మరలఁ బుస్తకాపేక్షయే. మఱియు, హ్రస్వపూర్వకమైన గకారానకు వకారము చేసిన, పండువు వగైరా రూపాంతరము సిద్ధించి బాగుగా నున్నట్లు కనఁబడినదా? దీర్ఘపూర్వానకుఁ జేసిచూతమా? ఏలాగుండఁగలదో? బాగు, బావు, లాగు, లావు, సాఁగు, సావు, రేఁగు, రేవు. అఱసున్న లేచిపోవలసికూడ వచ్చెడిని. ఇది బాగుగానున్నవా? దీర్ఘపూర్వాల కక్కడను బాగుండదందమా? అది వల్లకాదు. పోగు, పోవు, ఈవగైరాలు కొన్ని బాగుగానే యుండెడిని. ఈ బాగోగులు తెలిసికొనుట యేలాగు? ప్రయోగ స్తత్ర కారణం. కనుకఁ బ్రయోగద్వారముగా ననవలసివచ్చెడిని. ఆప్రయోగాన కాధారమేమియో? లోకవ్యవహారమే యనక తప్పదు. ఆపద్ధతిని నీ పోతరాజు గారి కారయిల్లుకుఁగాని తిక్కన్నగారి, అలిపెక్ ప్రయోగానకు గాని లోకము శరణ్య

మయ్యోడినా ? కాదనియేనా సహృదయమాత్రుఁడు చెప్పవలసిన జవాబు ? మఱే మైనను నున్నదా ?

ఇంక నీవిచారణము నాఁపి మఱియొకటి యెత్తుకొందము. పోతన్నగారు సహజ పాండిత్యులే యయినను పాణినీయవ్యాకరణవేత్తలకు లేశమును దొరకరని లోఁగడ వ్రాసియున్నాను. ఈవాక్యము సమర్థనీయమే కాఁగలదా ? ఎక్కడైనను వ్యభిచరించెడినా ? కొంత విచారింతము. కాటికాక్రియా కరషణముల్ నక్రక్రియలు. ఈ ప్రయోగము దశమములో నుత్తరభాగములోది. రేఫప్రాసతో మొదలుపెట్టిన చంపక మాలలో నున్నది. దిద్దుటకు వీలీయక సంస్కర్త లెవ్వరును నిప్పటికి మాట దక్కించుకొన్నట్టు లేదు. కర్షణం, ధర్షణం, మర్షణం, ఘర్షణం, ఈప్రయోగా లన్నియు సర్వసామాన్యముగా నందఱును రేఫషకారశ్లిష్టములన్న సంగతి యెఱిఁగినదే. ఈ స్వల్ప విషయములోఁ బోతరాజుగారి కజ్ఞత్వమును గల్పించుట యుక్తమని నాకుఁ దోఁచదు. సమర్థించుటకు మార్గమును గనఁబడదు. కాని ముగ్ధబోధయనెడి వ్యాకరణములో సీ కరషణమునే కాక సరషశబ్దమునకుఁ గూడ సమర్థన మున్నట్టు గిడుగువారు వారి బాలకవిశరణ్యములో వ్రాసియున్నారు. ఆయన పరిశీలన సామాన్యమైనది కాదు. దానినే నేను విశ్వసించుచున్నాను. దీనిని శబ్దరత్నాకర మస లెత్తుకొనే లేదు. ఏదైనను సంస్కృతనిఘంటులో నుండిన నాయన యుపేక్షించెడివారు కారని నేను దీనికోసము వాచస్పత్యము వగయిరాలు పరిశీలింపలేదు. వ్యాకరణాంతరముచేత సాధువనెడిమాటనే విశ్వసించుచున్నాను. అపాణినీయ మన్నంతలో నది యపశబ్దమనుకొనెడి యెడలఁ బునీతశబ్దమొకటి యపశబ్దము కావలసివచ్చెడిని. పునీతా తనుభిః పదైస్తవ యని శ్రీమద్భాగవతములో నున్నది. ఆర్షమనుకొందమా ? వల్లకాదు. వ్యాఖ్యాత లాలాగు వ్రాయలేదు. పునీతా పవిత్రీకృతా యని యర్థము వ్రాసి యూరకున్నాఁడు. అక్కడక్కడ నార్షమైనప్పుడు వ్రాయుట యాచారము. శ. ర. ని. లో నీపదము నెత్తుకొని సం. వి. అని వ్రాసినాఁడు. ఏదైనను గోశములోఁ జూచినాఁడేమో ?

శ్లో. పక్షీంద్రవాహన ! తపోబలసాధనీయ !
సర్వేశ్వరోల్లసితవాహనలాల్యమాన !
కాపాలిరూపసముపేత ! పునీతదృష్టే !
శ్రీవజ్రశృంగ ! వృషభాధిపతే ! నమోస్తు.

(పాల్కురికి సోమనాథుఁడు)

దీనిని వ్రాసినప్పుడు కరషణపదమునుగూడ వ్రాయవలసినదేకాని యాయన వదలిన వింకను నెన్నో యున్నవి. నహిసర్వ స్సర్వం విజానాతి. ఇవి రెండును వ్యాకరణాంతరముచేత సాధువు కావలసినవే. వీనితోపాటిదే కాలీనయనెడిదియు. విద్యారణ్యము మొదలుకొని దండికృత దశకుమారచరిత్రదాఁక నీపదప్రయోగము లేని గ్రంథములే కనఁబడవు. దీనికోసము వాదించుట వృథాకంఠశోషయని వ్రాయ నక్కఱలేదు. తార్కికులను గొంతు పిసుకఁగలమని భయపెట్టినను గాలీనపదమును బ్రయోగించుట

మానరు. చాలవ్యాకరణములు పుట్టిన తరువాతఁ బాణినీయము వాని నన్నిటిని గ్రోడీకరించుచుఁ బుట్టినది. కాని యొక్కఁడైనను నొకపదమునకు సంబంధించిన సమర్థనము దానివల్లఁ గాకపోయినంతమాత్రముచేత నాయన సర్వజ్ఞుఁడు కాకపోఁగలఁడా? అయితే వార్తికకారునిసవరణ లెందుకు? భాష్యకారుని సర్వాధికారా లెందుకు? అందుచేత మహాకవిప్రయోగాధారాలుగా నున్న పై మూఁడుశబ్దాలును వ్యాకరణాంతరముచేత సమర్థనీయాలని ప్రాజ్ఞులు విశ్వసించెదరని నానమ్మకము. ఇందులోఁ బునీతశబ్ద మసకృదావృత్తిగాఁ బ్రయోగించుకొనియే యున్నారు పూర్వపక్షకర్తలు. పోతన్నగారి కవితాభాగములో లేదుకాని పునీతపద ముత్సన్నభాగాలు పూరించిన వారికవిత్వములో భాగవతములో నసకృద్ధావృత్తిగాఁ బ్రయోగింపఁబడియున్నది. క్షమాపణశబ్దప్రయోగమును నున్నది. ఈలాగెంతో నిదానముగా నాలోచించుకోవలెఁ గాని ప్రాచీనులనే కాదు, నవీనులనే కాదు, దుడుంగున నాక్షేపించిన నది తుదకు మానసికశల్యముగా మానవంతులకుఁ బరిణమించి నానామార్గాలకు లాగుటకుఁ గారణ మయ్యెడిని.

సరే! మరొకప్రయోగమును విచారించుదము... అం, పరస్రగ్వ్యేణువిషాణభూషణ యనుచు మత్తేభములో నున్నది. రేఫద్విత్వమునకుఁ బూర్వమున్నది వైకల్పిక గురుత్వమును బొందుటను గుఱించికూడ సందేహించెడివారనుచు నుండెదరా యనుకోవద్దు. ఉండెదరా యేమి? ఉన్నారాయనిన నుండుటయే కాదు. మృచ్ఛకటికదగ్గఱనుంచి మహాభారతముదగ్గఱనుంచి, ఒకటేమి, ఎందఱుమహాకవులను లక్ష్యముగాఁ జూపినను నేఁబట్టిన కుందేటికి మూఁడేకాళ్ళనెడివారు కూడ నున్నారు. ఒక బాలకవి బయలుదేఱినాఁడు. అతఁ డెవరో యీరేఫద్విత్వపూర్వ లఘుత్వము ప్రయోగించిన రిమార్కు వ్రాయుచుఁ బ్రతివారి వ్రాఁతమీఁదను నేవో నాలుగుమాటలు వ్రాయుపద్ధతి యొకటి బయలుదేఱినది. దానిని జాలమంది యభినందించుచున్నారు. నాకుమాత్ర మది నచ్చినది కాదు. తత్త్వశాస్త్రం. ప్రయోగాలైన నున్నవికాని యున్నను వైరళ్యముగానున్నవనుచు వ్రాసి ప్రయోగించుట యంత వీలుకాదని కాఁబోలును వ్రాసినాఁడు. అతఁ డింకను గాఁదగ్గవాఁడు. ఎన్నిప్రయోగా లుండవలెనో యెందఱుకవులు ప్రయోగించిన నా ప్రయోగానకుఁ బ్రయోగార్హత కలుగఁగలదో యని నేనాశ్చర్యపడినాను. ఈభాగవతములోనే యసకృదావృత్తిగా నున్నవి. ఒకటి యిచ్చుట యైనదా? ఇంకొకటి. ఊ. ... నిష్కారణప్రేమతోడ నల కంసునిబోలు. ఇంకను జూపవలెనా? పిడివాదప్రవీణుల కెన్నిచూపినను సంతుష్టి లోపలఁ గలిగినను బైకిఁ గలుగదు. తత్త్వశాస్త్రం.

— బాల్యవివాహ ప్రాశస్త్యము —

[అంబటిపూడి నరసింహశాస్త్రిగారు]

సీ. లతకూన చెట్టునల్లకమున్నె పూచునే?
పూచినఁ బయిఃబిందెనవైచుకొనునె?
అటులె కన్యకుఁ బురుషాశ్రయణము మొదల్.
తదుపరియే పుష్పదర్శనంబు.

బాలికా హృదయదర్పణమందుఁ బతిభక్తి
బింబించి కాన్పించు విశదమగుచు.
కామంపు వికృతి తాత్కాలిక పరిణతి.
స్థిరబంధమును విరచింపఁగలదె?

గీ. చిన్నతనమందుఁ జదివి నేర్చినవి పెద్ద
కాల ముండుట గనమె? ఈ కానిపోని
మాటలేటికి నోటికిఁ జేటు కాని
బాలికోద్వాహమే సుఖభాజనంబు. ౧

సీ. చక్కదనం బింత చాలనియుండునే?
మతి కింతయని పరిమితియుఁ గలదె?
ఒక్కనికన్న వేఱొకఁడు చక్కఁగఁదోఁచు!
కంటికి నొకట నిల్కడయుఁ గలదె?
చక్కనివారెల్లఁ జానకుఁబ్రియులైన
వేశ్యకు నామెకు భేద మున్నె?
* ఇన్నియు నెఱిఁగియు యింతికిఁ దండ్రియు
తగువరుఁగూర్ప శాస్త్రంబు దెలిపె,

గీ. శాస్త్రహృదయం బెఱుంగ విశాలభావ
నవ్యసాహిత్యవిద్యా సనాథులైన
పండితులె కాక మిముఁబోటి వారి కగునె
ఆర్యసామాజిక పదానుయాయులార!

సీ. శాస్త్రశస్త్రముల నిశాతత్వమును గాంచి
శత్రులగుండె బేజారుగాదె?
పండితవరుల యుద్భటవాదముల విని
రిపుతతి గుటకల మ్రింగకున్నె?
ప్రాక్తనధర్మీయ ప్రాశస్త్యమును గాంచి
ఆర్యమతం బంగలార్వకున్నె?
ధర్మవిత్తముల వాదన కోడి పగతుల
మూఁక సిగ్గిలి నోరు మూయకున్నె?

గీ. చెడ్డమతముల నాహవసీమఁ ద్రుంచి
ధర్మసింహాసనోన్నత స్థలమునందు
బాల్యవైవాహికంబు నిల్పంగవలయు
రండు! ధార్మికులార! నిలుండు! లెండు. 3

సీ. మనసనాతనధర్మమహితవిద్యుద్దీప్తి
రిపు నేత్రములు ముకుళించుఁగాక!
మన సనాతనధర్మమహిత మాంత్రికశక్తి
పగఱనోరులు కట్టువడునుగాక!
మనసనాతనధర్మమహిత వైభవయుక్తి
అరిమనంబులు త్రొక్కులాడుఁగాక!
మన సనాతనధర్మమహితజయార్భటి
పగఱచెవు ల్తూటువడునుగాక!

గీ. మన సనాతనధర్మ సామర్థ్యగరిమ
తెలియఁదరమౌనె యజ్ఞాన కలుషహృదయు
లైన యార్యసమాజ దివాంధములకు
హైందవ సనాతనపథానుయాయులార! ౪

సీ. ధర్మపండితుల యుద్దండ వాగ్ఘరులచే
ఆర్యమతాగ్ని చల్లారుఁగాక!
ధర్మవీరుల సముత్సాహ తాండవముచే
నిఖిల నిజాము ధ్వనించుఁగాక!
పండితవరుల యుపన్యాసమహిమచే
హిందుధర్మము తలయెత్తుఁగాక!
బాల్యవివాహ నివారణాసురవర్గ
పూజ్య ధార్మికమతు ల్పొంగుఁగాక!

గీ. నారసింహుండు ప్రతినఁబూనఁగ ధరిత్రి
కానిపని యుండునే? కొద్దికాలమందె
కృతయుగప్రక్రియలు మొలకెత్తుఁగాక!
లెండు! నడుములు గట్టి నిలుండు! రండు. ౫

పీఠిక

ఈగ్రంథము వధూశాంబరీవిడంబనమను పేరం బ్రత్యేకించి ప్రచురింపఁబడినది. కాని శుకసప్తతిలోనిది. ఆ శుకసప్తతిగ్రంథకర్త పాలవేకరి కదిరీపతినాయకుఁడు. కదిరిరాజ్యమునకుఁ బ్రభువు. ఈ కదిరియనునది కడపమండలములో నొకటి కనఁబడుచున్నది. కందుకూరు వీరేశలింగముగారు నెల్లూరుజిల్లాలోనిదని తెలిపియున్నారు. శుకసప్తతి 1909 వ సం॥ లోనే సరస్వతీపత్రిక ద్వారమునఁ గొచ్చెర్లకోట వెంకటకృష్ణారావు జమీందారుగారు ప్రచురించుచుఁ గవికాలమును నిర్ణయింపఁజాలమని వ్రాసియుండిరి. తప్పులతడకలుగా నున్న ప్రాచీనతాళపత్రగ్రంథము లెన్నియో శోధించి వారీగ్రంథమును ముద్రింపించిరి. శుకసప్తతియన్నఁ జిలుక చెప్పిన కథలు డెబ్బది యుండవలసినను నుపకథలతోఁ గలిసికూడ ముప్పదియే దొరకినవని వారును సప్తతియని పేరిడినను సమగ్రముగా గ్రంథకర్తయే వ్రాసినట్లు లేదని బ్రౌణ్‌దొరగారును నభిప్రాయపడియుండిరి. వీరిరువురును వ్రాసిన ట్లీకవిత్వమత్యంత హృద్యము. ప్రౌఢము. ఆ హృద్యతాప్రౌఢతలే యనేకపర్యాయము లీగ్రంథమును నాచేఁ జదివించినవి కాని తనివితీఱదు. తీఱకయే యిట్లు వధూశాంబరీవిడంబనమను పేర నొక చిన్నిపొత్తముగాఁ బ్రకటించితి. ఇందు నేర్చుకోఁదగిన నీతి యంతగా లేదుకాని స్త్రీహృదయము కొంత తెలిసికొనుట కుపయోగించెడిని. ఇందు వర్ణింపఁబడినట్లు వధూసామాన్యమే శాంబరీమంతమై పాతివ్రత్యముఁ బావిత్ర్యము మొదటికే యుండవనుటమాత్రము మోటుమాట. బాహుళ్యముమీఁద నట్లుండిన నుండుఁగాక. ఏమైన నగుఁగాక. నేనీభాగము ప్రచురించుటకుండు ముఖ్యకారణముమాత్రము కవితాసారస్యము. అదియే నన్నాకర్షించినది. అట్లు తదాకృష్టమానసుఁడనై కవితాసౌష్ఠవమునకుఁ దోడు కథకూడఁ గమనీయమై యుండినఁగాని చదువరుల స్వాంతము హరింపఁజాలదని యక్కడక్కడి పద్యములు 216 చేర్చి యొక పొత్తముం జేసితిని. తృతీయాశ్వాసములోని 20 వ కథయే యిద్దాని కారంభము. అ"ట్లుజ్జయినీపురంబు మెఱయు"ననుపద్యము వస్తునిర్దేశరూప మంగళా

స్పద మగుట నారంభించి చతుర్థాశ్వాసము చివరి "విక్రమార్కుం డను పమవిస్మయతఁబుష్పహాసుని మన్నించి నితాంతవిభవసౌఖ్యంబుననుండె" నను నసమాప్తపద్యముతోనే సమాప్తి చేయఁబడినది. ప్రాచీనతాళ పత్రములు తప్పులతడకగా నుండినను సరస్వతీపత్రికాధిపతిరైన వెంకట కృష్ణారావుగారు చాలవఱకు సంశోధించియే ప్రకటించిరి. వారి భాషా జ్ఞానమే కాక వారి యాస్థానపండితకవులు జగత్ప్రసిద్ధులగు తిరుపతి వెంకటకవులలోని తిరుపతిశాస్త్రిగారు. అట్టివారే శుకసప్తతి నచ్చు గూర్పించిరి. కాని యింకను నేమో తప్పులున్నట్లు లగుపట్టెడు. అవి సాధ్యములుకాకయే యట్లుంచిరో యేదో యర్థము చేసికొని తృప్తి పడిరో యెఱుఁగరాదు. అట్టి యెఱుఁగఁబడనివానిలోనిదే

ఉ. ఆతని కొక్క మంత్రిగలఁ డద్భుతశీలుఁడు పుష్పహాసవి
ఖ్యాతుఁ. డతండు నవ్విన లతాంతపువాన యొసంగు. నిస్తులా
స్తోతతరాద్భుతక్రియలు చూచినయప్పుడు మానసైకశో
కాతిశయంబు బల్మిని దదాస్యము హాస్యముగాన దెన్నఁడుఁ.

అనుపద్యము. దీనియందుఁగల యస్తోతతర కర్థ మస్మద్దృష్టి కేగ్రంథ మందును నీక్షింపఁబడదు. అస్తోక కస్తోతయని పడియున్నట్లు అనిపిం చును గాని కదిరీపతివంటి ఘనకవి ప్రాసలోనే ప్రమాదముపాలగు ననుటయుఁ దిరుపతిశాస్త్రిగారివంటి దిట్టకవుల శోధనతోఁ బ్రకటిత మయినపుడును నిది యట్లే యుండుటయుఁ దప్పనుటకు శక్యముగాక యున్నది. దీని విద్వత్కవులే నిర్ధరింతురుగాక. ప్రకృతగ్రంథమందు 12 వ సంఖ్యను బ్రచురింపఁబడిన వచనమున మంత్రితనయయగు బాల సరస్వతి "యయ్యా! ఈయాశ్చర్యంబు వధూశాంబరీవిడంబంబునం బొడ మినయది" యను వాక్యము ననుసరించియే యీచిన్నిపాత్రమున కా పేరు పెట్టఁబడినది.

జానపాటి పట్టాభిరామశాస్త్రి,
అభినవసరస్వతీపత్రికాసంపాదకుఁడు.

ఉ. వారలె వందనీయులును, వారె మహాత్ములు, వారలే మహా
పూరుషు, లట్టివారలె ప్రబుద్ధులు, శుద్ధులు, వారె పూజ్యు లె
వ్వారలు భూరియౌవనవిపద్దశనుండి సుఖప్రముక్తులై
ధీరత చూరవుచ్చరు సుధీవర! యన్యు లధన్యు లన్నిటన్. 240

ఆ. వినయభూషితంబు విబుధజనాస్పదం
బురుకృపాయుతము గుణోజ్జ్వలంబు
నగు సుయౌవనంబు జగతిని దుర్లభం
బంబరస్థ కాననంబురీతి. 241

వ. అనిపలికి దాశరథి వెండియు నిట్లనియె. దేవా! యేస్త్రీ పిండంబుల యువకులు రమణీయములని భావించి భ్రమపడుచుందురో వాని నించుక విమర్శించెదఁ జిత్తగింపుము. 242

—• స్త్రీ నింద •—

క. నరముల నాడుల నెముకల
వఱలెడు మాంసంపుబొమ్మ, ప్రాణపు బిసచేఁ
దిరిగెడుయంత్రమ్మనఁదగు
తరుణి శరీరమునఁ జక్కఁదనమన నెదియో. 243

చ. సరసిజపత్రనేత్రల విశాలవిలోచనముల్ విలాసమం
దిరములటంచు వాని రమణీయత కెంతయుఁ జొక్కుచుండు నీ
తరుణు లొకింత తెల్విగని తద్గతమాంసజలాసృగాదులన్
వెఱపున వేలువేఱ గన వే విశదంబగు వాని రమ్యతల్. 244

తే. రక్తకేశాస్థిముఖపదార్థములె కావె
మానినీదేహమని యన్న మానినాథ!
తుచ్ఛమగు నిట్టివస్తువుతో వివేక
శాలి కించుకయును బ్రయోజనముకలదె? 245

వ. మహాత్మా! జీవితకాలంబున వాసోవిలేపనాదులఁ బలుమాఱు లాలింపంబడిన యెల్లర యంగంబులు మరణానంతరమున గృధ్రగోమాయుముఖసత్వంబులచేతం బీడింపంబడుఁగాదె! వెండియు

ఉ. ఏ స్తనమందు ముత్తెసర మెంతయు నొప్పుచు మేరుసానుగ
స్వస్తటినీసమానముగ సత్కవిసన్నుతమై తనర్చునో
ఆ స్తనమే శ్మశానమున నన్నపుముద్దవిధాన శ్వానసం
గ్రస్తము కాదె కాలహతిఁ గామిని చక్కఁదనంబు నిక్కమే. 247

తే. అడవియందలి యుష్ట్రఖరాదిజంతు
వితతి యంగమ్ము లెట్లట్ల వెలఁదియంగ
కమ్ములుఁ రక్తమాంసదిగ్ధములు గావె
అట్టివానికినై యాస నంద నేల? 248

తే. కామినులయందు నాపాతరామణీయ
కంబు కలదండ్రుగాని నిక్కముగ నదియు
శుక్తియందలి రౌప్యవిస్ఫురణమట్లు
భ్రాంతిమూలంబ యని నేఁ దలంతు దేవ! 249

క. మదమును గామముఁ బెంచుచు
నెద కమితోల్లాస మొసఁగు చెపుడు వికారా
స్పదయై పొదలెడు మగువకు
మదిరకు భేదంబు గలదె? మౌనివతంసా! 250

తే. రమణిపేరిటి ఘనబంధనమునఁ జిక్కి
మోహనిద్రావశంబులౌ పురుషగజము
లతిదృఢాకారనిశితశమాంకుశముల
నైన బోధంబు గాంచునే మౌనినాథ! 251

తే. కేశకజ్జలయుతులు దృక్ప్రియలు నగుచు
నంటఁగారాని బహుదుష్కృతాగ్నిశిఖలు
స్త్రీలు, పురుషుల నిముసానఁ దృణములట్లు
కాల్చివేయుచునుందురు గాధితనయ! 252

తే. పైకి సరసత్వ మొప్పఁ గన్పడుచు నిశ్చ
యముగ నీరసతం బొల్చు నబల లనఁగ
దూరమున మండుచుండెడి నారకాన
లముల వెలిగించు శుష్కేంధనములు సుమ్ము. 253

మ. వితతధ్వాంత వినీలకేశ విలసద్విస్ఫారచంద్రాస్య భ
వ్యతరత్తారకనేత్ర నవ్యసుమనః ప్రాంచన్మృదుస్మేర సం
తతలీలాతివిలోలవృరుషయు సత్కారైకసంహారశో
భితయా కామిని దీర్ఘయామినిగతిన్ విభ్రాంతులన్ గూర్పదే!

చ. వరసుమనోభిరామ కరపల్లవశాలిని చంచరీకసుం
దరతరనేత్రవిభ్రమ స్తనస్తబకాంచిత మంజుపుష్పకే
సరరుచిరాంగియున్ బురుషసంహారనైకధురీణయైన సుం
దరి విషవల్లరింబలె సతంబును మోహపుమూర్ఛ లీయదే! 255

తే. ఎలుఁగు బిలముననుండి పాములను బీల్చి
లీలమెయి వాని వే కబళించురీతి
వెలఁది వలపుఁబిసాళియూర్పులన విటుల
స్వవశగులఁ జేసికొనుజుమ్ము సంయమీంద్ర! 256

క. పరమావివేకులగు నీ
పురుషాఖ్యవిహంగజాలమున్ బట్టుకొనన్
మరుఁడను కిరాతుఁ డొడ్డిన
యురులుసుమీ తరుణు లనఁగ నురుసుగుణనిధీ! 257

తే. లలనపేరిటి సుస్థిరాలానమందుఁ
జిత్తనామకమదమత్తసింధురంబు
ప్రీతి యనియెడి సంకెలచేతఁ గట్టు
వడి నిలచియుండు మూగకైవడి మునీంద్ర! 258

తే. భవముపేరిటి తుచ్ఛపల్వలమునందు
హృదయకర్దమమునఁ జరియించుపురుష
ముగ్ధపాఠీనపాళికి ముగుద మలిన
వాసనారజ్జుబద్ధ దుష్పలల లవము. 259

తే. తురగసందోహమునకు మందుర మదెట్లు
దానవద్ద్విపవితతి కాలాన మెట్లు
దారుణోరగములకు మంత్రం బదెట్లు
అట్లె పూరుషులకు బంధ మబల యగును. 260

తే. వివిధరసయుతమును జిత్రవిలసనంబు
భోగహేతువు నైనయీభూమి యెల్లఁ
గాంతవలననె సుస్థితి గాంచుచుండెఁ
గాంత లేకున్న నిది యెల్లఁ గల్లగాదె. 261

ఆ. దుఃఖశృంఖలంబు దురితాలవాలంబు
సర్వదోషరత్నసంపుటంబు
స్త్రీజనంబు, దీనిచేఁ గల్గుసౌఖ్యంబు
చాలుఁ జాలు నాకు సంయమీంద్ర ! 262

ఉ. స్తనములఁ గోర నేటికి ? నితంబముపై భ్రమచెంద నేటికిన్ ?
తనుగవ మెచ్చ నేమిటికిఁ ? గన్బొమలం గని పొంగ నేటికిన్ ?
వినుతియొనర్ప నేమిటికి వీనుగవన్ ? సకలంబు తుచ్ఛమాం
సనికరమౌ నెఱింగియును సంయమినాయక ! పూరుషాళికిన్ ? 263

వ. బ్రాహ్మణోత్తమా ! స్థూలదర్శను లగుపురుషులచే బహువిధంబుల
నేప్రియురాండ్ర దేహంబులు లాలింపంబడుచుండు నయ్యవియే కొంత
కాలంబునకుఁ గాలధర్మంబు నంది శ్మశానవాటికలందు 264

మ. ప్రవిభక్తాంగములై, మహీజవిటపప్రాలంబికేశంబులై,
అవనీకీర్ణసితాస్థులై, ఖగసృగాలాభుక్తమాంసంబులై
రవిచండాతపపీతశోణితములై, రంధ్రీకృతాక్షంబులై
పవమానాహృతపూతిగంధములునై భాసిల్లవే సన్మునీ! 265

తే. ఏముఖంబులఁ బ్రియపతు లెంతో కూర్మిఁ
దిలకపత్రాంకురంబులు దిద్దుచుందు
రామఖంబులె ఘోరదిగంతభూమి
యందు శుష్కించుఁగద ! కాలహతి మహాత్మ ! 266

వ. కావునఁ జిరకాలవిశరారువును భూతపంచకసన్నివేశరూపంబును
నగులలనాభిధానవస్తువునందు బుద్ధిమంతుం డగుపూరుషుం డనురా
గంబుఁ బూనరాదు. కాంతావిషయికంబు లగుచింత లంతకంతకు
దురంతంబు లయి పెరుగుచు మానసంబుఁ దృష్ణాంధంబు గావించు.

—♦ గణపతిశాస్త్రి భార్యకుఁ బిల్లలు విధేయులగునట్లు పెంచువిధము చెప్పుట. ♦—

తే. గీ. రాదు పోయినయట్టి మర్యాద మరల
పోదు వచ్చిన నేయపవాదమేని
గనుక మర్యాదఁ గాపాడుకొనుచు జనులు
మెలఁగవలయును వాదులు కలుగకుండ.

వచ్చిన యపవాదు వచ్చినను బోదను సామెత కలదు. కావున నెల్లవారును మర్యాదభంగము కాకుండునటులను దనపైన నపవాదలు రాకుండునటులను దమతమ ప్రవర్తనలఁ గాపాడుకొను టావశ్యకము. ఏపనియందుఁ జేరువారైనను బ్రారంభదశయందు యుక్తవర్తన కలవారని యనిపించుకొనఁగలిగినవారికి ధనప్రాప్తికంటె నధికబలమును మిత్రసమాదరణమును బహుల సాయముం గలిగి ధనగౌరవసుఖములు సంప్రాప్తములగుచుండును. యుక్తప్రవర్తన కాపాడుకొనుటకుఁగాని పనులఁ జక్కగను జాగ్రతగను జేయుటకుఁగాని చక్కఁగఁ జదువుకొనుటకుఁగాని పిల్లల కుల్లాసము కలిగించవలెను. అట్టి తరుణముల వారిని సంతోషయుక్తముగఁ జూచుట ముద్దుగొనుట కౌఁగిలించుకొనుట యాడుకొను వస్తువుల నిచ్చుట మొదలగునవి వారిని బరమానందభరితుల నొనరించును. మూదన్వ్యతులెఁ గావింపనెంచువారికిఁ జిఱుతిండి పెట్టుటగాని డబ్బు నిచ్చుటగాని కూడదు. డబ్బిచ్చిన వారది స్వయముగ జాగ్రత్తపఱచుకొనఁజాలరు. దౌర్భాగ్య ప్రవర్తనకలవారి కెపుడేని విపత్తులాపన్నమైన నవి తమకుఁ దటస్థించినట్లు లోకులు పరితపించుచు వానిం దొలఁగింపఁదమసామర్థ్యమునెల్ల నుపయోగించుటయును నవియే దుర్మార్గుల పాలిం బడినఁ దమ కాపన్నివారణమగుచుండినట్లు సంతసించుచు వాని బలపఱచుటయు నెల్లవారు నెఱిఁగినయంశమే. చూడుము. చుప్పనాతి ముక్కుచెవులు కోసిరనిన మనకు విచారము లేకుండుటయు సీతాదేవిని రాక్షసులు బెదరించిరనిన విచారము కలుగుటయు సంభవించును. వారి నెఱుఁగకున్నను వారి ప్రవర్తనల నెఱుఁగుటచే మన కట్టిబుద్ధి కలుగుచుండును. రాత్రులు పరుండునప్పుడు ముందుగ దైవధ్యాన మొనరించి నిద్రపట్టకమున్న దినమెల్ల నొనరించిన పనులచేఁ దనకు నొరులకుం గలిగిన ఫలాఫలముల నరయు నభ్యాసముచే యోగ్యత బలపడును. వాక్ప్యారత్వము నరయు నభ్యాసముచే నయోగ్యత బలపడును. మాఱునీతులు బోధించుట సులభముకాని స్వయముగ నట్టిమార్గముల నతిక్రమించకుండ వర్తించుచు లోకమునకుఁ దార్కాణమగుట కష్టము.

తే. గీ. తన ప్రవర్తన నీతిబోధకముగాఁగఁ
దన మృదూక్తులు జ్ఞానసాధకము గాఁగ

మానవులు నేర్చుకోఁదగు మంచిపనులు
నెఱపఁగలఁవాఁడె భువిని బండితుఁడు సుమ్ము.
"పరధనమ్ముల మృత్తికవలె గణించి
పరపురంధ్రులఁ దల్లులవలెఁ దలంచి
పరులఁ దనవలెఁ జూచెడివాఁడె పుడమి
పండితుండని యెన్నఁగాఁబడును జుమ్ము."

శిశువులకు శాంతము నన్యోన్యప్రీతియు నాబాల్యముగ బోధించి యనుష్ఠించు నట్లు చేసినచో వారు పెద్దపెరిఁగియు నాలక్షణముల వదలఁజాలరు. మృదుమధుర కంఠస్వరముతో నొప్పారుతల్లి తన పిల్లల కది యలవఱచఁగలదు. మానవు లా బాల్యముగ నభ్యసించు విషయములే స్వభావమగును. వారి వారి సుఖసంతోషములు వారి స్వభావానుగుణముగ సంభవించుచుండుట నిక్కువము. పెరిఁగి యెఱిఁగి యెంతమార్పు నొనరింప సమకట్టినను బసితనమునుండియు నలవడిన స్వభావము నెవరును మార్చుకొనఁజాలరు. సుఖప్రాప్తికి సంతసము మూలము. ఏదశయందును సంతసములేనివారికి సుఖము లేదు. ఇట్టి సంతోషస్వాంతము కలిగియుండుటయుఁ బసితనమునుండియు నలవడవలసిన గుణమే కావునఁ బసివా రాటపాటలఁ దగిలివర్తించునప్పుడు తల్లిదండ్రులు తమ ముఖ్యవిలసనములచే వారల ముదన్వితుల నొనరించుచుండుట కవకాశములు కలిగించుచుండవలెను. కేకలు వేయుటయుఁ బెద్దగ మాటలాడుటయు నాగ్రహము కలిగించును. కావునఁ దల్లి యెప్పుడును శాంతరస మొలుకునట్లు మాటలాడుచుండవలెను. నెమ్మదిగఁ బ్రత్యుత్తరమిచ్చుచుండిన మండెడు నిప్పునం దుదకముఁ జల్లినట్లు వారి కోపాగ్ని చల్లాఱును. కావునఁ బసివారల కొండొరులకుఁ గలహములు గలిగినప్పుడు కని పెట్టి వారు నెమ్మదిగ మాటలాడుకొనునటులఁ జేయవలెను. చిన్ననాటిమాటలే వంశపారంపర్యాచారము లగును. పిల్లలల్లరిచేయుచుండినను దన్ను బాధించు చుండినను మూర్ఖతకలిగియుండినను దల్లి కోపము చూపక శాంతముకలిగి వారిని వారించవలెను. కాని కోపము చేయరాదు. వా రది తెలిసికొనునటుల జాలిపడి విచారము నగుపఱచి తమ లోపము నెఱిఁగి సిగ్గుపడునట్లు బోధించవలెను. ఆడునప్పుడును బాడునప్పుడును లేక యేదియేని పనిచేయుచుండినపుడును శిశువులు తమ్ము నవలోకించుచుండువారి ముఖకళఁ గాంచుచుఁ జిఱునగవుచే నుల్లాసము వెదఁజల్లుచుందురు. అట్టితఱుణములఁ దలిదండ్రులు వారిం గని సంతసించుచు నన్యోన్యప్రీతి వర్ధిలునట్లొనరించుచుండవలెను. బిడ్డ లొక పనిచేసి యలసినపుడుకాని బడికి పోయి చదువుకొనునపుడుకాని తల్లి వారిని సాదరంబుగఁ గాంచుచు వా రెద్దియేని తొందఱకలిగించినను విసుగుకొనక సహించి మంచిమాటలచే వారి మనంబు లలరునట్లు చేయవలెను. ఒకవేళ నాడుకొనఁ బోయికాని బడినుంచి కాని తడవు మసలి యింటికి వచ్చినను గోపగించక

సంతస మొదవించిన యనంతరము వారి యాలస్యముచేఁ గలుగుచుండిన చిక్కులఁ దెల్పి యిఁక నట్లు జాగుచేయరాదని మనమున నాటునట్లు బోధించఁదగి యుండుం గాని వారిం దిట్టి కొట్టుచుండిన మొండిపాఱిపోవుదురు.

ఓర్పుచే సుఖవికాసము హెచ్చును. శిశువులం గని ప్రేమావలోకనంబుల నెఱపిన నుభయులకును సుఖప్రాప్తి కలుగును. వారికొక తినుపదార్థమిచ్చిన నెంతటివిసుగును నిరుత్సాహతయు నడఁగిపోవును. ఒకముద్దు పెట్టుకొనిన నెంతయు సంతసముచే నొప్పారుచుందురు. కావున నీయభ్యాసములు తలిదండ్రుల కవశ్యకర్తవ్యములు. ఇప్పటికి శిశువర్తనముం గూర్చి కొంచెము దెలియఁబల్కితిని. మఱియొకతూరి శిశువిధేయతంగూర్చి తెలుపుదును.

కృష్ణా: మీరు తెల్పినయంశములు చాలముఖ్యమయినవిగను దలిదండ్రులగువారల్ల నెఱిఁగియుండవలసినవిగను దోఁచుచున్నది. విధేయతం గుఱించి వినఁ గుతూహలమగుచున్నది. రేపు సెలవిండు. మంచిశిశువర్తనము నాచేతనయినంతవఱకు మన వేణి కలవడునటులఁ బ్రయత్నించెదను.

గణ:— పసిపిల్లలకు ముఖ్యముగ నేర్పవలసిన మొదటిలక్షణము విధేయత. శిశువుల కోరికల ననుసరించి యేదనియుఁ జేయరాదనియుఁ దలిదండ్రులు చెప్పినటులఁ జేయుట తప్ప వారి కెంతమాత్రము స్వతంత్రత లేదనియు వారికి గట్టిగఁ దెలియునట్లు తల్లిదండ్రులు నిరంతరము నేర్పుచుండవలెను. పసిపిల్లల సత్ప్రవర్తనమున కది యమూల్యాధారము. "మాతృదేవోభవ, పితృదేవోభవ" యను వేదవాక్యములు చిన్నతనముననే తెలియునట్లును వానిం బాటించి సంచరించులాగునను శిశువుల కలవాటుచేయవలెను. సంతానము ప్రవర్తనముయొక్క బాగోగులకు దల్లిదండ్రులే కారకులగుదురు కాని యితరులు కాఁజాలరు. శిశువుల కయుక్తప్రవర్తన మలవడెనేని యందులకుఁ దామే కారకులమని యీ నట్టిప్రవర్తనల వారికి బోధించినది తామే యనియుఁ దెలిసి తలిదండ్రులు తమ్ముఁ దే నిందించుకొనవలెనుగాని లోకులనేకు లీనిజము నెఱుఁగఁజాలరు. ' స్వభావముగనే కొందఱు శిశువులు కడు దుడుకువారుగ నుందురు. అట్టివారి కడఁకువ నేర్పఁబూనిన మార్గమునకు రాఁజాలనంత చెడ్డవారుగ నుందురు. ఎంతసుగుణమతులయినను దలిదండ్రి లడఁకువ నేర్పనవసరము లేనంత మంచివారుగ నుండుట కలుగదు. మంచివారి కొకతూరి మార్గముం జూపిన దుడుకుపిల్లలకు రెండుసారులు బోధించు నవసరము కలుగవచ్చును. గాని దుస్సాధ్యముకాదు. బిడ్డలు కూర్చుండ నేర్చునాఁటినుండియు విధేయత నేర్పుట మొదలిడవలెను.

కృ:- (ఈసంగతి మనంబున నిడుకొని కూర్చుండఁబెట్టునప్పుడును బరుండఁబెట్టునప్పుడును నేలఁ గాళ్ళూఁది కూర్చుండకయుఁ బరుండకయు వేణి మొదటమొదట నేడ్చుచుండినను నందుల కియ్యకొనక కొంచెముసేపేడ్పుట సహించి యాటవస్తువులఁ

జూపి యోదార్చుచుండెను. తనవద్ద నుండి తండ్రిగాని యన్యులుగాని యెత్తుకొనవచ్చునప్పు డట్టివారి కడకుఁ బోక పోరువెట్టినను దన యుద్యమము మానక సాఁగించి యనంతరమున దానిని మఱపించి గానాదికముచే వినోదపఱచి యోదార్చుచుండెను. సంతానమునకు విధేయత నేర్పు విధుల నిది మొదటి సూత్రమనియు నిప్పటినుండియు నిది పాటించి పట్టుదలకలిగి సాఁగింపనిచోఁ దానే తన శిశువున కవిధేయత నేర్పి జీవితాంతము విచారపడవలసియుండుననియు నెఱిఁగియుండెను.)

గణ:- ఇతరసంపత్తు లనేకములకంటెఁ దలిదండ్రుల కడఁకువగల బిడ్డ లధికసంతోషము కలిగించఁగలరు. పసితనమునుండియు శిశువులు తఱచుగ శిక్షాభయముచేఁ దమ తండ్రిమాటయందు లక్ష్యముంచి తల్లి చెప్పిన దెల్ల నిరాకరించుచుందురు. అట్లభ్యాసపఱుపరాదు. వారు చేయఁగల పను లన్నియు సంతోషముగను శ్రద్ధగను జేయున ట్లలవాటు చేయుచుఁ దలిదండ్రుల నిరువురి నొకేరీతిని గౌరవించునట్లు నేర్పవలెను. ప్రత్యక్షమునందువలెఁ బరోక్షమందును సంచరించునట్లు ప్రవర్తనా రూఢి కలిగించవలెను.

పసితనమని యూరకుండు తల్లి వారికిఁ జెడుమార్గము నేర్పి తండ్రిమాట యైనను విననివారిగ నొనర్చును. పసివారి నీడుకుమించిన పని చేయుమని యెప్పుడును నాజ్ఞాపింపరాదు. చెప్పినపని చేయించవలెను. చేయఁజాలనిపని నొనరింపుమని వారికిఁ జెప్పిన నదియే వారి కవిధేయత నేర్పును. ఏపనిగాని యొకసారి చెప్పఁగనే సేవకులవలె నుల్లాసముతోఁ జేయున ట్లభ్యాసపఱచవలెను. పలుమాఱు చెప్పనలవాటు కానీయరాదు. లంచములం దాసకొల్పి కాని కొట్టెదనని బెదరించికాని పనిచేయింపక చెప్పినపని చేయుట శిశువులకు విధియని వారికిఁ దెలియునట్లు నేర్పవలెను. నెమ్మదిగఁ జెప్పినను గనుసైగఁ జేసినను నాలసించక తోడనే చేయునటుల నలవఱచవలెను. ఒకసారి కూడదనినపని మఱియొకసారి తగునని యెప్పటికిఁ జెప్పరాదు. "చెట్టు వంగునుగాని మాను వంగద"ను నీతి నెప్పుడును మనంబున నుంచవలెను. మన కెంతప్రేమయుండినను నిట్టి తరుణములఁ బైకిఁ గనఁబఱుపరాదు.

చెప్పినపని చేయక పసివా రెపుడేని మూలిగిన నూరకుండక యాపని వారే చేయునట్లు గట్టిగఁ బట్టుదలచూపి వారిచేతనే చేయించిన యనంతరమున వారెన్నడును నట్టి మూలుగుబోతుతనము లేకుందురు. అదపునఁ బెరిగినవా రధికు లగుటయు నల్లరిగఁ బెరిగినవా రథములగుటయు మనము దినదినముఁ జూడఁగలము. వంచి పెంచిన బొంగు పల్లకిదండెయై పూజ్యతనందుచుండ నిచ్చవచ్చిన ట్లెదిగినది దొమ్మఱి పాదములక్రింద నలుగుచుండుట మనము గాంచుచున్నారము. చనవువలన నవిధేయత యంకురించును. చెడుగుణములు నలవడును. శిశువుల నదుపుచేయక పసితనమని వదలిన తలిదండ్రు లెదిగినపు డొనరించు దుడుకుపనులలో స్వయంకృతాపరాధమని విచారమనస్కులై యనుభవించక తీఱదు.

విషయసూచిక

తప్పొప్పుల పట్టి

పుట.	పం_క్తి.	తప్పు.	ఒప్పు.
1	10	భు_క్తి	భు_క్తిః
	29	భు_క్తి	భు_క్తిః
2	ఈపుటలోని యంశచక్రమున వృశ్చికమందలి రవిశుక్రులను ధనుస్సునఁ జేర్చుకొనవలెను. అంశలగ్నము నదియే.		
4	9	భ్రాతృ	భ్రాతృ
	26, 27	సేతురామ,	రామలింగ
13	5	బడియెడి	బరఁగెడి
14	20	కృత	కృతి
15	27	వ్యాసిర్షి	వ్యాసర్షి
18	19	సదువుచు	చదువుచు
32	7	నచ్చినవి	నబ్బినవి
39	5	యతి	నతి
41	14	నాళ్లు	నొళ్లు
42	14	జయశ్శతంబు	జతుశ్శతంబు
44	6	వృత్తాదులు	దత్తాదులు
49	33	నచ్యుతరాము	మల్లాది బలరాము
50	8	నచ్యుతరామ	బలరామ
	33	చిన్న	చన్న
59	31	బడ	బడ్డ
64	9	నప్పటఁ	నప్పట్లఁ
69	11	పటున	పట్టున
75	13	యగిరి	యరిగి
79	24	పూరాభిమా	పూర్ణాభిమాన
96	14	మహా	మహీ
102	2	కవి	కలి
107	9	సిద్రా	ద్రాసి
145	9	ముతీర్చుట	తీర్చుట

153	29	మూడవ	నాల్గవ
	35	యప్పయ	యప్పయ్య
158	3	సెలవు	నెలవు
160	2	నడై	డైన
161	29	గిర్తావరు	గిర్దావరు
164	7	యిా స్తి	యా స్తి
166	18	మటుకే	మట్టుకే
171	7	తమ్ముల	తమ్ముని
175	30	అపట్ల	అప్పట్ల
190	2	పోయి	పోయిన
204	11	పడితం	పండితం
213	30	నాయనసే	నాయనయే
229	30	సల్బ్రూ	సల్ప్రూ
	33	మెందుండనే	యెందుండనే
231	38	కపుడు	కడుపు
248	25	తెవియం	లెవియుం
252	35	గానసయ్యో	గానయ్యో
255	19	నిచ్చెలి	నెచ్చెలి
261	7	ఆము	ఆమె
266	14	పినతల్లి	పినతల్లిబిడ్డ

సహాయులు

౧ మెదక్ శివాజీ రావు దేశముఖుగారు, నల్లపల్లి
౨ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రులుగారు, చెన్నపట్టణము.
౩ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణము, దుగ్గిరాల
౪ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యులు; అయ్యవార్లంగారు - కాకాపురం.
౫ రాయచూరి బండేరావుగారు, అయిజాపురము.
౬ రాజా మంత్రిప్రగడ రాఘవరావుగారు - లింగగిరి
౭ చిక్కుల రాజా మట్టపల్లిరావుగారు - చెలమర్తి. [పేజీయు
౮ కాదరగుల్ సంగమేశ్వరరావు దేశ్‌గారు శ్రీశ్రీ జగద్గురు త్యాగి సంపాదకు
౯ అద్దంకి ... తిరువేంగడతాతదేశికాచార్యులయ్యవార్లంగారు, శ్రీకృష్ణాము.
౧౦ మియ్యాపురం రామకృష్ణారావుగారు, కొల్లాపురం.
౧౧ మల్లాది నరసింహమూర్తిగారు, ప్లీడరు, గుంటూరు.
౧౨ కొత్వాలి కమలాకరరావు దేశముఖుగారు, నల్లపల్లి.
౧౩ తురిశాల వెంకటేశ్వరరావుదేశముఖుగారు, పులిగళ్ళ
౧౪ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావుగారు, లింగగిరి.
౧౫ జొంకొ వెంకటసుబ్బారావుగారు, వకీలు, గుంటూరు.
౧౬ వద్దిరాజు సత్యనారాయణరావు దేశపాండ్యాగారు, తొండిపల్లి.
౧౭ గోటెపర్తి సుబ్బారావుగారు, వకీలు, సింగరేణి కొలరీసు.
౧౮ మారేపల్లి వెంకటశివాజీ రావు, మాధవరావు దేశముఖుగార్లు, కొదల్లపల్లి.
౧౯ దంటు లక్ష్మీనరసింహముగారు - సుద్దపల్లి.
౨౦ మద్దూరు సాంబయ్యగారు - పొగాకుకంపెని - చెరుకూరు.
౨౧ కేశవరావు దేశముఖుగారు - పెల్లుట్ల
౨౨ ముద్దు చంద్రయ్య, మారేపల్లి మారుతిరావు దేశముఖుగార్లు, కొత్తపల్లి. [రాచూ
౨౩ రాయప్రోలు సుబ్బారావుగారు, ప్రొఫెసర్, యూనివర్సిటికాలేజి, హైదరా

అభినవసరస్వతి

సంపాదకుఁడు — నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1 విద్యాపాత్రపీఠగురుపరంపర	...	0	2	0
2 నీతిగీతలు (సుమతిశతకము, దానికి శ్లోకములు)	...	0	2	0
3 దాస శీలాపరిణయ నాటకము	...	0	4	0
4 కరిశికోద్ధారిణి [ప్రాచీనప్రబంధము]	...	0	4	0
5 విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
6 శిల్పులనీతిశతకము	...	0	1	0
7 వర్ణాంతరావృత్తి కళాపధానము (తిరుపతి వెంకటీయము)		0	8	0
8 పంగదోషము	...	0	8	0
9 శిల్పశబ్దవిచారము	...	0	2	0
10 పురశ్చరణము	...	0	2	0
11 విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
12 స్వర్ణకారవ్యవహారము	..	1	8	0
13 పద్మాంధ్రమహాశిల్పేంద్ర చరిత్రము	...	0	10	0
14 సూతసంహిత (ఆంధ్రము)	...	2	0	0
15 భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
16 ధర్మనిర్ణయము.		0	4	0
17 అస్పృశ్యతానివారణఖండనము (మల్లాది రామకృష్ణచయనులు గారు)		0	8	0
18 స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము (౧ సంపుటము)		1	0	0
19 డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
20 డిటో నాగరఖండము (౩ సంపుటము)		1	8	0
21 డిటో నాగరఖండము (౪ సంపుటము)		1	8	0
22 పల్నాటివీరచరిత్ర		0	12	0
23 ఆరోగ్యభాస్కరము		0	6	0
24 భాగవతరహస్యములు		0	4	0
25 సోమేశ్వరశతకము		0	2	0

అభినవసరస్వతి కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.